# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.14.11.2024.

## ఇళ్ళలో దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన సదస్సు.

సమాజంలో వివిధ రకాల నేరాలు జరుగుతూ ఉంటాయి, నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరియు ప్రయాణం చేయు సమయంలో ఏమరపాటుగా ఉండటం వలన జరిగే నేరాల గురించి అవగాహన కల్పించడం ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ, శ్రీ కే.తిరుమలేశ్వర రెడ్డి గారు ఐ.పి.ఎస్.,, క్రైమ్ ఏడీసీపీ శ్రీ ఎం. రాజా రావు గారి పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి నగరంలోని ముఖ్య ప్రదేశాలలో, అపార్ట్మెంట్ల లోని ప్రజలకు దొంగతనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.

ఈ నేపథ్యంలో ఈ రోజు ది.14.11.2024వ తేదీ సాయంత్రం అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలోని ప్రభాస్ కళాశాల సమీపంలోని విజేత ఐ ఏ ఎస్ అకాడమీ లోని విద్యార్థిని విద్యార్థులతో ఏ. డి. సి. పి. క్రైమ్ శ్రీ రాజారావు గారు నార్త్ డివిజన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి, దొంగతనాలు ఏవిధంగా జరుగుతాయి మరియు నేరాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, పోలీస్ కమీషనర్ గారు ప్రవేశపెట్టిన e-పహారా గురించి, డైయల్ 100, 112, 1930, LHMS యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.

ఈ సందర్భంగా క్రైమ్ ఏడీసీపీ శ్రీ ఎం. రాజా రావు గారు సమావేశంలోని విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న నేరాల గురించి, డిజిటల్ అరెస్ట్ మొదలగు అంశాల గురించి మరియు ఊరు వెళ్ళే సమయంలో తప్పనిసరిగా లోకల్ పోలీస్ వారికి సమాచారం అందించాలని, LHMS యాప్ ను ఉపయోగించుకోవాలని, దీని వలన ఎవరైనా దొంగ ఇంటిలోనికి వస్తే వెంటనే అలారం మొగడం తోపాటు సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం చేరి దొంగలను పట్టుకోవచ్చు మరియు దొంగతనం జరగకుండా చూడవచ్చని, మీ దగ్గర ఉన్న విలువైన వస్తువులను లాకర్స్ లలో పెట్టుకోవాలని, పోలీస్ కమీషనర్ గారు ప్రత్యేకంగా ఈ పహారా యాప్ ద్వారా బీటు పోలీస్ వారికీ త్వరితగతిన సూచనలు అందించడానికి ఉపయోగపడుతుందని వివరించడం జరిగింది.

@@@@